విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, అక్టోబర్ 2024

## 29న సీపీఐ జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు

**విశాలాంధ్ర - నంద్యాల :** సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ, సమితి సమావేశాలు ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని సాయిబాబానగర్‌లో ఉన్న స్వామిరెడ్డి భవన్‌నందు జిల్లా కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు, జిల్లా సమితి సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. ఈ సమావేశాలకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు. పి.రామచంద్రయ్య, కె.రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

**విశాలాంధ్ర - నంద్యాల అర్బన్:** ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై రూ.6072 కోట్ల భారాన్ని విధిస్తూ ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపు ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం అమానుషమని పేర్కొన్నారు. ఏనాడో వాడినా కరెంటుకు ఏళ్ల గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ట్రూ అప్ విధానం మోసపూరితమైనదని విమర్శించారు. ఈ నవంబర్ నుండి 2026 జనవరి వరకు కొన్ని నెలల్లో యూనిట్‌కు అదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వులో ఉన్నాయని, ఇది విద్యుత్ వినియోగదారులందరికీ కష్టమే కాదు, నిరుపేదలకు పెనుభారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

## అహోబిలేసున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అర్చకులు ఆయన గోత్ర నామాలతో అష్టోత్తర కుంకుమార్చన పూజలు చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోవవరం నరసింహారెడ్డి, అహోబిలం ఉప సర్పంచ్ మధు యాదవ్, నాగార్జున రెడ్డి, మద్దిలేటి, రామ చంద్రుడు, ఆర్ కే రమణ, శీను పాల్గొన్నారు.

## షేక్షావలి రెడ్డికి ఘన సన్మానం

**విశాలాంధ్ర - నంద్యాల:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కార గ్రహీత, నంద్యాల పట్టణం గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. నంద్యాల పట్టణం నెరవాటి ఇండోర్ క్రికెట్ స్టేడియంలో ఎస్ డిఆర్ విద్యా సంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా పురస్కార అవార్డు గ్రహీత పెద్దిరెడ్డి షేక్షావలిరెడ్డిని ఘనంగా సత్కరించారు. లైన్స్ క్లబ్ సభ్యులు మనోహర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, చంద్ర మౌలీశ్వర రెడ్డితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, కికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో యువత రాణించాలి

**విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్:** పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం ప్రాంగణంలో తైక్వాండో శిక్షణ పొందిన వారికి తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి హాజరై అర్హత పొందిన విద్యార్థులకు తైక్వాండో బెల్ట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, తైక్వాండో జిల్లా సెక్రటరీ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకపోతే ఉద్యమిస్తాం : సీపీఐ

**విశాలాంధ్ర-డోన్ :** టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు అన్నారు. ఆదివారం నక్కి రామన్న భవనములో సీపీఐ పట్టణ సమితి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీరామ నగర్ శాఖ కార్యదర్శి బాల మద్దయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కె.రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. హామీలపై దృష్టి సారించాలని సూచించారు. నిత్యవసరం వస్తువుల ధరలు నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని తప్పు పట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఎన్నికల సూపర్ సిక్స్ పథకాలను హామీలుఅమలు చేయాలన్నారు. అధికారం చేపట్టి నాలుగు నెలలు కావస్తున్న ఒక పింఛన్ మాత్రమే పెంచి ఆర్భాటం చేస్తున్నారన్నారు. .రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు, మహిళలకు ఉచిత బస్సు, మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం లేదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతివృష్టి భారీ వర్షాల వల్ల పంటలన్నీ నీటిలో మునిగాయని, రైతాంగమంతా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. భారీ వర్షాల వల్ల రోడ్లన్నీ పాడైపోయినాయని, వాటిపై దృష్టి పెట్టి సారించాలన్నారు. ప్రజలకు శాపంగా మారిన విద్యుత్ చార్జీలు ట్రూఅప్ పేరుతోవసూలు చేస్తామన్న ఆలోచన విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో దశల వారీగా ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

### సీపీఐ పట్టణ కార్యదర్శిగా మోటా రాముడు

సీపీఐ పట్టణ కార్యదర్శిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ పట్టణ సమితిలో30 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో నూతనంగా పార్టీపట్టణ కార్యదర్శిగా మోట రాముడు, పట్టణ సహాయ కార్యదర్శిగా రామ్మోహన్ ఎన్నిక అయ్యారు. ఈ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కే రాధాకృష్ణ, మండల కార్యదర్శి నారాయణ, మండల సహాయ కార్యదర్శి వరద రాజులు, హుస్సేన్ పీరా,జిల్లా సమితి సభ్యులు ప్రభాకరు, మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ షేక్ మున్ని,మహిళా సమైక్య జిల్లా జిల్లా వర్కింగ్ షమీం బేగం, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్తు యాదవ్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్,జిల్లా సమితి సభ్యులు లక్ష్మీదేవి, శాఖ కార్యదర్శులు చంద్రశేఖర్, అబ్బాసు,మద్దయ్య, షంషీర్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## రగ్బీ ఆడుతున్నారంటే యుద్ధానికి సిద్ధమైనట్లే : ఎంపీ

**విశాలాంధ్ర-పాణ్యం:** మహిళలు రగ్బీ సాధన చేస్తుంటే యుద్ధానికి సిద్ధమైనట్లేనని ఎంపీ బైరెడ్డి శబరి వాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రత్యేక మైదానంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర ఆటలతో పోలిస్తే ఈ గేమ్ కొంత డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.ఇటువంటి గేములు సాదా చేయడం మహిళలు తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి పోటీలు నంద్యాల నియోజకవర్గంలో జరగడం అందులో ఆర్జీఎం కళాశాలలో జరగటం మరింత సంతోషంగా ఉందన్నారు. అనంతరము మొదటి స్థానం సంపాదించిన గుంటూరు జిల్లా మహిళా జట్టుకు గోల్డ్ మెడల్స్ తో పాటు 50 వేల రూపాయల చెక్కును అందజేసి అభినందించారు. రెండు, మూడో స్థానంలో నెగ్గిన పశ్చిమ గోదావరి, నంద్యాల ఆర్జియం జట్లకు సిల్వర్ మెడల్స్ తో పాటు 30,20 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆర్జియం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ అశోక్,ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

## లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలే..

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ:** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రానున్న దీపావళి పర్వదినాన్ని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఏర్పాటు చేసిన బాణాసంచా, క్రాకర్స్ దుకాణాలను డీఎస్పీ రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణా లైసెన్సులను, స్టాకు నిలువలను పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులు బాణాసంచా కొనుగోలుకు వచ్చిన ప్పుడు ఎమ్మార్పీ ధరలకు విక్రయించకుండా డిస్కౌంట్ ధరలకు విక్రయించాలని డీఎస్పీ రవి కుమార్ సూచించారు. దుకాణదారులు నీరు, ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని, విద్యుత్ సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ వివరించారు.

## మహదేవపురంలో పోలీస్ కవాతు

**విశాలాంధ్ర - శిరివెళ్ల :** మండల పరిధిలోని మహాదేవాపురంలో పోలీసులు కవాతు రౌడీ షీటర్ల నివాసాలు, పలువురు అనుమానితుల గృహాలను పోలీస్ అధికారులు సిబ్బంది విస్తృత తనిఖీలు నిర్వహించారు. శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్, శిరివెళ్ల సబ్ ఇన్‌స్పెక్టర్ చిన్న పీరయ్య యాదవ్, ఆధ్వర్యంలో రుద్రవరం, చాగలమర్రి, ఉయ్యాలవాడ, ఆళ్లగడ్డ టౌన్ తదితర పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్‌స్పెక్టర్‌లు పోలిస్ సిబ్బంది మహదేవపురం గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షీటర్‌ల గృహాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో కవాతు నిర్వహించి ప్రజలు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని సైబర్ మోసాల పట్ల, రహదారి ప్రమాదాల పట్ల అప్రమత్తత కలిగి ఉండాలన్నారు.

## సత్ప్రవర్తనతో జీవించాలని, రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**విశాలాంధ్ర - నంద్యాల:** ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రౌడీ షీటర్లకు హెచ్చరిక జారీ చేశారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని, పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఇస్కాల గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్..

**విశాలాంధ్ర - పాములపాడు:** మండలంలోని ఇస్కాల గ్రామంలో ఆత్మకూరు రూరల్ సీఐ ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై కె.సురేష్ బాబు, జూపాడుబంగ్లా ఎసై లక్ష్మీనారాయణ, ఆత్మకూరు ఎస్సై నారాయణరెడ్డి కలసి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామున ఇస్కాల గ్రామంలో ఇంతకు మునుపు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ముద్దాయిల ఇండ్లను, ట్రబుల్ మంగర్స్ ఇండ్లను, గడ్డివాములను, ఇంటింటికి వెళ్ళి తనిఖీలు చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆత్మకూరు రూరల్ సీఐ ఎం.సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏఎస్ఐ ఏసయ్య, రైటర్ రమణ, హెడ్ కానిస్టేబుల్ రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంస్మరణసభ కార్యక్రమం

**విశాలాంధ్ర- కోవెలకుంట్ల:** పట్టణ కుందునది ఒడ్డున ఉన్న పేరా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రాయలసీమ ఉద్యమ కారుడు, కుందువు పోరాట యోధుడు కామని వేణుగోపాల్ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఆయన జ్ఞాప కార్థం రాయలసీమ ఉద్యమకారులచేత ముద్రించబడిన సాగునీరు అనే పుస్త కాన్ని తిరుపతికి చెందిన ప్రముఖ ఉద్యమకారుడు భూమన్ ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కోవెలకుంట్ల పట్టణ ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, రాయలసీమ నీటి అధ్యయన వేదిక రాచర్లశివ, శ్రీకాంత్ రెడ్డి, తిప్పే నాగార్జున రెడ్డి విడుదల చేశారు. ఉద్యమకారులు కామని నవీన్ కుమార్ రెడ్డి, కంతం రెడ్డి, సీమ కృష్ణ, గద్దం రామకృష్ణారెడ్డి, గద్దం అమర్నాథరెడ్డి, సమీన్ బాషలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ్గా హరే కృష్ణ ఉత్సవం

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** పట్టణం ఆదివారం హరే రామహరే కృష్ణ సంకీర్తనతో మారుమ్రోగింది. ఇస్కాన్ అహోబిలం నిర్వాహకులు చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో రష్యా నుండి వచ్చిన భక్తులు ఆళ్లగడ్డ పట్టణ ప్రజలతో హరేరామ హరే కృష్ణ నామ స్మరణతో నగర సంకీర్తన జరిగింది. స్థానిక అమ్మవారి శాల నుండి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు తిరిగి అక్కడినుండి అమ్మవారి శాల వరకు నగర సంకీర్తన, కార్తీక దీపోత్సవం నిర్వహించారు. అనంతరం దామోదర మాస విశిష్టత మీద వరిష్ట వైష్ణవుల ప్రవచనం భక్తులు అందరి చేత యశోద దామోదరులకు నేతి దీప హారతి నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణం నుంచే కాక వివిధ గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం

**విశాలాంధ్ర - ప్యాపిలి:** మండలంలో 18 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సౌకర్యం కోసం ట్యాంకులు, మోటార్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్ తెలిపారు. ఒక్కో కేంద్రంలో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.36 వేలు, సింటెక్స్ ట్యాంక్, మోటార్ ఏర్పాటుకు రూ.17 వేలు మంజూరైనట్లు తెలిపారు. అంగ న్వాడీ కేంద్రాలకు సమీపంలోని పైప్‌లైన్ నుంచి కుళాయి కనెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం 18 కేంద్రాలకు కొన్ని కేంద్రాల్లో పనులు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.తక్కిన కేంద్రాల్లో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పూజలు

**విశాలాంధ్ర-పాణ్యం:** ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రాధాదేవి ఆదివారం పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రామకృష్ణ వేద పండితులు సురేష్ శర్మ, కృష్ణయ్య, ఆలయ సిబ్బంది స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, నాగలింగే శ్వర స్వామి వారికి అభిషే కాలు అర్చనలు విశేష పూజలు నిర్వ హించారు. శేష వస్త్రములు, పూలమాలతో సత్కరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు.

## నేరాల నియంత్రణకే పోలీసుల పల్లెనిద్ర

**విశాలాంధ్ర - చాగలమర్రి:** నేరాల నియంత్రణకే పోలీసులు పల్లె నిద్రలు చేస్తున్నారని ఎస్ఐ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని చిన్నవంగలి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలందరు రాజకీయాలకు,కుల,మతాలకు అతీతంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, డెబిట్‌కార్డుల నెంబర్లు చెప్పవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. గ్రామాలకు అనుమానాస్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు

**విశాలాంధ్ర -ఉయ్యాలవాడ:** ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు రౌడీ షీటర్లను హెచ్చ రించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడినట్లు తమదృష్టికి వచ్చిన, ప్రజల నుండి ఫిర్యాదులు అందినా, శాంతిని భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

## నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**విశాలాంధ్ర-చాగలమర్రి:** పట్టణంలోని కోటగడ్డ వీధిలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన సత్యమ్మ తల్లి దేవాలయంలో విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ నిర్వహకులు ఆదివారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ నెల 28న వీరమోహన్ గురువు కోలాట బృందం ఆధ్వర్యంలో శ్రీ సత్యమ్మ విగ్రహ గ్రామోత్సవం, 29న మహగణపతి పూజ, కలశ స్థాపన, జలాధివాసం, యంత్రాభిషేకం, లక్ష్మి గణపతి హోమం, దుర్గాహోమాలు, 30న యంత్రప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## పుస్తకావిష్కరణ చేసిన డీఎస్పీ

**విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్:** పట్టణంలోని స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రామాంజి నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రస్తుత కాలంలో ఆంగ్ల విద్యా విధానాల దృష్ట్యా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని స్పోకెన్ ఇంగ్లీష్‌లో కొత్త మెళకువలను పొందుపరుస్తూ పుస్తక రచయిత కిరణ్ కుమార్ ఈ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకం రచించడం జరిగింది. ఈ పుస్తకాన్ని ఆత్మకూరు డీఎస్పీ పుస్తక రచయిత కిరణ్ కుమార్, పట్టణ జనసేన అధ్యక్షులు అరుణ్ కుమార్ కలిసి ఆవిష్కరణ చేయడం విశేషం. డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులకు వారి భవిష్యత్తులో చాలా అవసరం అని సూచిస్తూ ఆంగ్లంపట్ల ఉన్న ప్రత్యేకతను వివరించటం జరిగిందన్నారు. చదువుతోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## నంద్యాల మీదుగా శబరిమలకు ప్రత్యేక రైళ్ళు

**విశాలాంధ్ర - నంద్యాల:** జిల్లా అయ్యప్ప దీక్ష స్వాములకు కేంద్ర రైల్వే శాఖ శుభ వార్త చెప్పినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఆదివారం నంద్యాలలో ఎంపీ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం శబరిమల పుణ్యక్షేత్రంకు నంద్యాల ప్రాంతం నుంచి వెళ్లే వేలాది మంది అయ్యప్ప దీక్ష స్వామి భక్తుల సౌకర్యార్థం నంద్యాల మీదుగా 4 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను తాను కోరగా ఆయన అంగీకరించినట్లు ఎంపీ తెలిపారు. శబరి మలలోని అయ్యప్ప స్వామి దర్శనం, ఇరుముడులు సమర్పించేం దుకు వెళ్లే నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని తాను కోరగా నాలుగు ప్రత్యేక రైళ్ళు నంద్యాల మీదుగా శబరిమలకు నడుపనున్నారని, ఈ స్పెషల్ రైళ్ళు నవంబర్ మొదటి వారం నుంచి నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అనుమతి ఇచ్చిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

## నంద్యాలలో లయన్స్ సేవా సంస్థ ప్రాంతీయ సమావేశం

**విశాలంధ్ర - నంద్యాల :** స్థానిక జేవీసీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్‌ల ప్రాంతీయ సమావేశం, సేవా కార్యక్రమాలపై కార్యశాల నిర్వహించారు. లయన్స్ సేవా సంస్థ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోప్రాంతీయ చైర్మన్ డాక్టర్ రాహుల్, ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని, సేవా తత్పరత కల వ్యక్తులను గుర్తించి లయన్స్ సేవా సంస్థలో సభ్యులు గా చేర్పించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు. నంద్యాల, బేతంచర్ల, డోన్ లయన్స్ క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో సేవాతత్పరత గురించి డాక్టర్ గెలివి సహదేవుడు, నాయకత్వ లక్షణాల గురించి డాక్టర్ రవికృష్ణ, లయన్స్ సేవా సంస్థ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి డాక్టర్ రాహుల్, సేవా కార్యక్రమాల నివేదిక సమర్పించే విధానం గురించి రవి ప్రకాష్, అంతర్జాతీయ లయన్స్ ఫౌండేషన్ కార్యక్రమాలపై భవనాశి నాగ మహేష్, నూతన సభ్యత్వం పెంచడానికి చేపట్టాల్సిన చర్యలపై పెసల శ్రీకాంత్ ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీలకు సబ్ ప్లాన్ ప్రకటించాలి : మంత్రి

**విశాలాంధ్ర - నంద్యాల :** మైనార్టీలకు సబ్ ప్లాన్ ప్రకటించాలని, ముస్లింల 4శాతం రిజర్వేషన్లను కాపాడి, ఓబీసీలో కలపాలని, వక్ఫ్ బోర్డు అమెండ్మెట్ యాక్ట్‌ను వ్యతిరేకించాలని నేషనల్ పీజీ కాలేజ్ లో జరిగిన ఆల్ మేవా రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆల్ మేవా రాష్ట్ర సదస్సు జిల్లా స్థానిక నేషనల్ పీజీ కాలేజ్‌లో ఘనంగా జరిగింది. ఆల్ మేవా రాష్ట్ర సదస్సుకు వివిధ జిల్లాల నుంచి సుమారు 400 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ఏఎస్ ఫరూక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానీబాష, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ఎండీ అబులైస్, జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండీ సలీంల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర న్యాయ, మైనా రిటీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల డీఎండబ్ల్యూ సబిహాపర్వీన్, నేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్, డీసీహెచ్ఎస్ డా.జఫ్రుల్ల, నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్.అబ్దుల్ సమద్, బాంబ్సెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె.నిరంజన్, క్రిస్టియన్ జేఏసీ పాస్టర్ ప్రభుదాసు, రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధ్యక్షులు ఎన్.సత్తార్, రాష్ట్ర నూర్ బాష సంఘం అధ్యక్షులు డాక్టర్ బాబన్ ప్రత్యేక అతిధు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేడు ముస్లింలు, క్రైస్తవులు తీవ్ర వివక్షకు గురవుతున్నారని, మతతత్వవాదుల దాడులు పెరిగి పోయాయ న్నారు. మైనార్టీలను ఓబీసీ జాబితాలో చేర్చాలని, నాలుగు పర్సెంట్ రిజర్వేషన్లను కాపాడడానికి ప్రభుత్వం తన ఖర్చుతో సుప్రీం కోర్టులో అడ్వకేట్లను నియమించాలన్నారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకించాలని, వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షిస్తూ మైనార్టీల అభివృద్ధి కోసం వాటిని వినియోగించాలన్నారు. మైనారిటీలు వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు స్థాపించుకోవడానికి బ్యాంకు లోన్లను మైనారిటీ ఫైనాన్స్ ద్వారా ఇవ్వాలని, జీవో 117ను రద్దు చేసి ఆయా పాఠశాలలను ఇంతకుముందులాగే నిర్వహించాలని, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - నంద్యాల :** పట్టణానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు నవంబర్ ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కోరారు. ఆదివారం గోడ పత్రికను రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్, డిస్ట్రిక్ట్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ మస్తాన్‌వలి, 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ మారుతీ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, చాబోలు ఇలియాస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై ప్రయాణం నరకమే

- దశాబ్దాలుగా వెంటాడుతున్న నిర్లక్ష్యం
- ఎన్‌హెచ్ 544-డీ విస్తరణకు నోచుకోని వైనం
- జిల్లా సరిహద్దు వరకు వచ్చి ఆగిపోతున్న అభివృద్ధి
- రాయల్టీ చెక్‌పోస్టు నుండి బనగానపల్లె వరకు రహదారి సమస్యలు

544డీ జాతీయ రహదారిలో ఈ రహదారిని చేర్చినా ఒక అడుగు ముందుకు సాగలేదు.

**విశాలాంధ్ర -కొలిమిగుండ్ల:** వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ జరగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. దశాబ్దాలుగా రహదారుల విస్తరణపై నాయకులు, అధికారుల నిర్లక్ష్యం వెంటాడడంతో ప్రజలకు శాపా లుగా మిగులుతున్నాయి. వాహనాల రద్దీకి అనుగుణంగా ఇతర జిల్లాలలో విస్తరణ పనులు జరిగి, జిల్లా సరిహద్దు ప్రాంతంలోకి వచ్చి అక్కడితోనే ఆగిపోతున్నాయి. దశాబ్దాలుగా ప్రజాప్రతినిధులు రోడ్ల అభివృద్ధిని అసలే పట్టించుకోకపోవడంతో వాహనాల వేగానికి కుంటుపడుతున్నాయి. 30 నిమిషాల్లో చేరుకోవాల్సిన ప్రాంతా నికి గంటన్నరకు చేరుకుంటున్నా మంటే రహదారుల దుస్థితి ఎలా ఉందో ఇట్లే ఎవరికైనా అర్థమవుతుంది. జిల్లా సరిహద్దులోని బందార్ల పల్లి రాయల్టీ చెక్పోస్ట్ నుండి బనగాన పల్లె వరకు 50కిమీ ప్రధాన రహదారి అడుగ డుగునా స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదకర మలుపు లతో పాటు ముక్కల్ రోడ్డుగా ఉండడంతో రెండు వాహ నాలు వెళ్లలేని దుస్థితి. రెండు వరుసల రహదారిగా కనపడుతున్న ఎదురెదు రుగా రెండు వాహనాలు వెళ్లాలంటే ఒక వాహనం మాత్రం రోడ్డు దిగా ల్సిందే. వాహనాల రద్దీకి అనుగుణంగా విస్తరణ పనులు చేపట్టకపోవడంతో గంటల సమయం ప్రయాణానికి సరిపో తున్నది. ప్రభుత్వం ఎనిమిదేళ్ల కిందట అనంత పురం-గుంటూరు ... లేదు. అనంతపురం జిల్లా నుండి నంద్యాల మీదుగా విజయవాడకు వెళ్లాలంటే ఈ రహదారి కీలకం కావడంతో వాహన దారులు తీవ్ర ఇకట్లు పడుతున్నారు. బనగానపల్లి నియోజకవర్గంలో సిమెంటు పరిశ్రమలు ఉండ డంతో వాహనాల రద్దీ కూడా విపరీతంగా పెరిగింది. 15 ఏళ్ల కిందటే అనంతపురం నుండి నంద్యాల జిల్లా సరిహద్దు రాయల్టీ చెక్పోస్ట్ సమీపంలోలోని బుగ్గ వరకు నాలుగు వరుసల రాష్ట్ర రహదారి ఉండగా, అక్కడి నుండి కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లి మీదుగా నంద్యాల వరకు మాత్రం అధోగతి రోడ్లు ఉన్నాయి. ఒక్కసారి ఈ రహదారి మీద ప్రయాణిస్తే మరోసారి ప్రయాణించాలని అనుకోరు. జాతీయ రహదారి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితి ఉండడంతో ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, అక్టోబరు 2024



## పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులది

▶ సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పీ.రామచంద్రయ్య

**విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు :** జిల్లాలో భూస్వామ్య, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి పోరాటంలో పదుల సంఖ్యలో నాయకులను, కార్యకర్తలను కోల్పోయిన చరిత్ర జిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పీ.రామచం ద్రయ్య అన్నారు. ఆదివారం కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగ తుల్లో రెండోరోజు ఆయన కర్నూలు జిల్లా బారత కమ్యూనిస్టు చరిత్ర అనే అంశంపై పార్టీ నాయ కులకు బోధించారు. ఓర్వకల్లు మండలం ఎరోవిన్ రిసార్టులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నగర సహాయకార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామచంద్రయ్య మాట్లాడుతూ రాయలసీమలో కరువు విళయ తాండవం చేస్తున్నదని, వర్షాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాయలసీమకు క్రిష్ణాజలాలు తరలిం చాలని అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లాలో మొదట చంద్రా పుల్లారెడ్డి, మండ్ల సుబ్బారెడ్డి, నీలం రామచంద్రయ్య, తుపాకుల బసవయ్య, శర్మ, స్వామిరెడ్డి లాంటి వారి నాయకత్వంతో అనేక పోరాటాలు చేసిందన్నారు. 1964 తరువాత స్వామిరెడ్డి, చదువుల రామయ్య నాయకత్వం భూస్వామ్య పెత్తందారులు, కోసిగి దొర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆయన భూములను పంపిణీ చేశారన్నారు. మలగవెళ్ళి లక్ష్మిరెడ్డికి చెందిన 1200 ఎకరాల భూములను, అడవి భూములు, మంత్రాలయం మఠం భూములు, లింగనేని దొడ్డికి చెందిన పెత్తందారి సుంక య్యకు చెందిన భూములను, జీఎం తాండకు చెందిన 500 ఎకరాల భూములను పత్తికొండలో 300 ఎకరాల మిగులు భూములను పంపిణీ చేసిన చరిత్ర కమ్యూని స్టులది అ్నారు.

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

మాట్లాడుతున్న జగన్నాథం

డోన్, పత్తికొండ ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఎర్రజెండా నిలిచిం దన్నారు. అంతకు ముందు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంపై బోధించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జీ.ఈశ్వరయ్య, ప్రజాసంఘాల నిర్మాణం అనే అంశంపై బోధించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి, సీపీఐ నగర సహాయకార్యదర్శి జీచంద్రశేఖర్, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, వివిధ శాఖల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుకు లైసెన్స్‌లు మంజూరు చేయాలి

### కలెక్టర్ పి.రంజిత్ బాషు

**విశాలాంధ్ర–కర్నూలు రూరల్ :** నియమ నిబంధనల ప్రకారం బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుకు లైసెన్స్‌లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాణాసంచా స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి పై ఏమైనా నేర చరిత్ర ఉందా? లేదా? అని వెరిఫై చేసి లైసెన్స్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండే విధంగా చూసుకోవాలని, షాప్స్‌ను ఇన్ఫ్లేమ బుల్ మెటీరియల్‌తో నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఒక క్లస్టర్‌లో 50 దుకాణాలకు మించి ఉండకూడదని, షాపుల్లో నూనెను కాల్చే దీపాలు, గ్యాస్ ల్యాంప్‌లు ఉపయోగించకూడదని అధికారు లను ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతా వరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ కలిగి ఉన్న అమ్మకందారుల నుండే బాణాసంచా కొనుగోలు చేయాలని, పిల్లలు పెద్దల సమక్షంలోనే బాణాసంచా కాల్చాలని, బాణాసంచా కాల్చడానికి కొవ్వొత్తి లేదా అగరబత్తిని వాడాలని, అకస్మాత్తుగా వచ్చే మంటలను ఆర్పడానికి ఎల్లప్పుడూ ఒక బకెట్ నీటిని అందుబాటులో ఉంచుకోవాలని, వినియో గించిన బాణసంచాను నీటిలో నానబెట్టి పారవేయాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెలువరించే బాణాసంచా పేల్చవద్దని, బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దని, బాణాసంచాను పాత్రలలో పెట్టి కాల్చవద్దని, పనిచేయని బాణసంచాను వినియోగించవద్దని కలెక్టర్ సూచించారు..గాలిలో ఎగిరే బాణాసంచాను వినియోగించునపుడు, అవి వెళ్ళే మార్గంలో (చెట్లు, ఆకులు, తీగలు మొదలైనవి) అడ్డం లేని ప్రాంతంలో మాత్రమే కాల్చాలని, రహదారి మార్గంలో కాకుండా ఆరు బయట బాణాసంచాను కాల్చాలని విజ్ఞప్తి చేశారు. స్వంతంగా బాణసంచాను తయారు చేయవద్దని, వెలగని బాణసంచాను మళ్లీ వెలిగించవద్దని, పిల్లలను ఒంటరిగా బాణాసంచాను కాల్చడానికి అనుమతించవద్దని సూచిస్తూ పై మార్గదర్శకాలను ప్రజలందరూ పాటించి దీపావళి పండుగను సురక్షితమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు.

## హెున్నూరులో నీటి కోసం ప్రజల తిప్పలు

**విశాలాంధ్ర, హెూళగుంద :** మండలంలోని హెున్నూరులో మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. మంచినీటి సరఫరా చేసే విద్యుత్ మోటారు చెడిపోవడంతో ఐదు కిలోమీటర్ దూరంలోని హెున్నూరు కొట్టాలకు వెళ్లి నీటిని తీసుకువస్తున్నామని ప్రజలు ఆదివారం తెలిపారు. వర్షాకాలంలో నేటి ఎద్దడి ఏర్పడిందని ఊరి పక్కనే ఉన్న వేదావతి నదిలో ప్రవహించే వంద్రునీటిని అవసరాల కోసం ఉపయోగిస్తు న్నామని ప్రజలు పేర్కొన్నారు. మంచి నీటి కోసం నాన అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వ్యవసాయ పనులను వదిలిపెట్టి మోటార్ సైకిల్, తోపుడు బండ్లు, ట్రాక్టర్ ద్వారా నీటిని తీసుకోవస్తున్నమని అన్నారు. హెచ్ కొట్టలలో మంచి నీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అదికారులు నీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరారు. ఎంపీడీవో విజయ లలితను వివరణ కోరగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సమస్య పరిష్కరించడానికి తెలిపి ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూస్తామని అన్నారు

## పంట సహాయం వెంటనే చెల్లించాలి

### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.ఈశ్వరయ్య

**విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం పంట సహాయ నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎరోవన్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను పూర్తిస్థాయిలో విస్మరించిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు వాటి గురించి మాట్లాడటం లేదన్నారు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికల హామీలుగా మారుతున్నాయి తప్ప వాటిని పూర్తి చేసి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించడం లో పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇప్పటికే కర్నూలు పశ్చిమ ప్రాంతంలో సాగు తాగునీరు లేక రైతులు రైతు కూలీలు వలసలు వెళుతున్నారని, శాశ్వత నివారణ కోసం ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. 2019 ఎన్నికలకు ముందు వేదవతి ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హడావుడిగా ప్రారంభించి నిధులు కేటాయిం చినప్పటికీ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి కోసం నిధుల కేటాయించకపోవ డంతో ఆ ప్రాజెక్టు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసినప్ప టికీ వర్షపు నీటిని నిల్వ చేసుకొని వ్యవసాయానికి ఉపయోగించు కోవడానికి సరైన ప్రణాళిక ప్రాజెక్టు లేకపోవడం వల్ల లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలవుతున్నా యన్నారు. ఎంతో రాజకీయ అనుభవం ఉందని చెప్పు కునే చంద్రబాబు నాయుడు వర్షపు నీటిని ఒడిసి పట్టు కునే విధంగా ప్రాజెక్టులు నిర్మించి వాటిని వ్యవసాయ రంగానికి ఉపయోగించి రాష్ట్ర వ్యాప్తంగా వలసలు నివా రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు. సీపీఐ కర్నూల్ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, కర్నూలు రూరల్ మండల కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తే కర్నూలు స్పోర్ట్స్ క్యాపిటల్‌గా అవుతుంది

### ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ శంకర్ శర్మ

**విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల:** మార్షల్ ఆర్ట్స్ చిన్నారులకు ఎంతో మంచి దని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. కర్నూలు మున్సిపల్ హైస్కూలు మైదానంలో సిలంబం శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరానికి డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నవంబర్ నెల 10 వ తేదీన గుంటూరు లో జరిగే సౌత్ జోన్ చాంపియన్ షిప్ పోటీలకు కర్నూలు నుంచి వెళ్తున్న 11 మంది క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. మార్షల్ ఆర్ట్స్‌లో చిన్నారులు పాల్గొనడం వల్ల వారు అన్ని రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. బాలికలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల వారికి ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. మార్షల్ ఆర్ట్సులో యోగా, ప్రాణాయామం, ధ్యానం ఉండడం వల్ల వారు ఆరోగ్యంగా తయారు అవుతారన్నారు. గుంటూరుకి వెళ్లే క్రీడాకారులకు శిక్షకుడు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. సౌత్ జోన్ చాంపియన్ షిప్ పోటీలకు వెళ్లే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి కర్నూలుకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు.

## జమాత్ సేవలు ప్రజలకు ఎంతో మేలు కలిగిస్తాయి...

**విశాలాంధ్ర, హెూళగుంద :** హెూళగుందలో ఆదివారం అహ లేబిసున్న తుల్‌బి జమాత్ సేవలు ప్రజలకు ఎంతో మేలు కలిగిస్తున్నా యని టిడిపి సీనియర్ నాయకుడు రాజా పంపనగౌడ అన్నారు. ఆహలెబిసున్నతుల్‌బిజమాత్ ఆదోని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆది వారం తేరు వీధిలో ఉచిత రక్తదాన శిబిరాన్ని రాజా పంపన గౌడ ప్రారంభించి మాట్లాడుతూ కేవలం ఆధ్యాత్మిక చింతన, ధార్మిక బోధనతోపాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు. తలసేమి యా వ్యాధి, రక్త బలహీనత, రక్త వ్యాధుల సంబంధించిన రోగులకు, గర్భిణీ మహిళలకు, బాలింతలకు, పిల్లలకు రక్తం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్సై బాల నరసింహులు రక్తదాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అహలే సున్నతుల్ జమాత్ముతావల్లి శాలి ఫక్రుద్దీన్ సాబ్, పేష్ మామ్ ఆఫీన్ టిప్పు సుల్తాన్, వార్డ్ మెంబర్ సుభాన్ ,మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, జిల్లా వీబీ పిఎస్ అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్, టిడిపి నాయకులు పాల్గొన్నారు

## సమస్యలుంటే ఫిర్యాదు చేయండి

**విశాలాంధ్ర–కర్నూలు సిటీ :** నగరపాలక సంస్థకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదు చేయాలని కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

**విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యు కేషన్ :** గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్‌టి ఎఫ్ నాయకులు రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఆది వారం స్థానిక జిల్లా పరిషత్ ఆవర ణలో మండల ప్రజా పరిషత్ హాల్‌లో ఆదివారం ఎన్‌టిఎఫ్ రాయలసీమ ముఖ్య నాయకులు సమావేశం రాయలసీమ ఇంచార్జ్ మోపిరి సూర్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపటి నవీన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభ ఉదయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, ఉపధ్యక్షులు శివ రాష్ట్ర కార్యదర్శులు గుజ్జల లక్ష్మణ్, ఈశ్వర్, రాష్ట్ర కోశాధికారి విరోజీలు హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అములు చేసి గిరిజనలను ఆదుకోవాలన్నారు. ఎస్టి కార్పొరేషన్ లను పునరుద్ధరించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎరుకుల, సుగాలి,చెంచు,యానాది కాలానిలలో సీసీ రోడ్డులు నీటి సౌకర్యం కల్పించాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసి గిరిజన యువతి యువకులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎన్‌టిఎఫ్ అధ్యక్షు కార్యదర్శిలు, కుశల్, మోట సురేష్, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగసారి సుంకన్న, గాలేటి శ్రీనివాసులు, అనంతపురం అధ్యక్షులు మహేష్, వీరంజి కడప అధ్యక్షులు గంగాధర్, చంద్రశేఖర్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కోమెరి శ్రీనివాస్, గుజ్జల రామకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల, తాలూకా నాయకులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర, ఆస్పరి :** ఆస్పరి మండల సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గీతవాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుంకర ఉమాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, సర్పంచ్‌లు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏఐటీయూసీ105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**విశాలాంధ్ర, ఆస్పరి :** ఈనెల 31వ తేదీన జరుగు ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను మండలంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు ఘనంగా జరపాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఈ సంఘం, కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలను సాధించి పెట్టిందని, కార్మికు లకు కనీస వేతనాలు, పనిగం టలు, పనిభద్రత కావాలని ఐక్యం చేసేందుకు ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చక్రాల గోవిందు, పెద్దయ్య, బన్నీ, వీరేష్ పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**విశాలాంధ్ర, ఆదోని రూరల్:** కూట మి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పిం చాలని సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు డిమాం డ్ చేశారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో నాగనాతన హళ్లి శాఖ కార్యదర్శి సిద్ధలింగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు లబోదిబోమం టూ బంబడాలు కొడుతున్న ప్రభుత్వా నికి పట్టీ పట్టనట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. పత్తికి క్వింటా లుకి రూ,,10వేలు పలు రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి తీరాల్సిందే అంటూ కోరారు. కొత్తూరు గంగన్న, విరుపాపురం శివరాములు, మధిర అస్లాం భాష, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, ముని పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

**విశాలాంధ్ర–చిప్పగిరి:** నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి విరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కార్యాలయంలో మన కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, సోమిశెట్టి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం నమోదు గురించి ఆలూరు నియోజకవర్గం తరుపున ఐటీడీపి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐ టి డిపి నాయకులు హరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

**విశాలాంధ్ర– కర్నూలు :** రాష్ట్రంలో నెలకొన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం అని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశ్వర్లు, సి. నాగరాజు బి.వెంకటేశ్వర్లు బి.నాగరాజు బి.సుంకన్న లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సలాంఖాన్ ఎస్‌టియు భవనంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అధ్యక్షతన జిల్లా తృతీయ కార్యవర్గ సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైం దన్నారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించి, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 117ను వెంటనే రద్దుచేయాలని, సిపిఎస్/జిపిఎస్‌లను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న 21 వేల కోట్ల రూపాయల బకాయిలను మంజూరు చేయా లని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్‌లుగా పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ ఉపాధ్యా యులకు పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని, జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, జీవో నెంబర్ 84ను సవరించాలని బదిలీలకు పదోన్నతులకు శాశ్వత కోడ్ చట్టం రూపొందించా లని డిమాండ్ చేశారు. ఈహెచ్‌ఎస్ కార్డులు పూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవా లని, ఉన్నత పాఠశాలలో ఏర్ప డిన సబ్జెక్టు టీచర్ల కొరతను విద్యా వాలంటీర్లను నియమించి తీర్చాలని, 500 మంది విద్యార్థులు పైబడిన ఉన్నత పాఠశాలకు బోధనేతర సిబ్బందిని నియమించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న, ఆర్థిక కార్యదర్శి ఐ.రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుల బసవరాజు, ప్రసన్న రాజు,నాగేంద్రపప్ప,దేవదాస్,రమేష్, సుధీర్, ముదాసీర్ అహమ్మద్, గోవింద్ నాయక్, హుస్సేన్ మియా మూర్తుజా వలి శేఖర్ , అడివాన్న రాఘంద్రరావు,ఏళ్ల నాగరాజు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే లక్ష్య సాధన సులభం

### డీఈవో శామ్యూల్ పాల్

**విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ :** జన విజ్ఞాన వేదిక జిల్లా చెకుముకి సంబరాలు ఆదివారం మాంటిసోరి హై స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శామ్యూల్‌పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల కలిగి ఉంటే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని అన్నారు. శాస్త్రీయ ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ఉద్బోధించారు. సోషల్ మీడియా పరిమితంగా ఉపయోగించాలని చదువులపై దృష్టి కేంద్రీకరించాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు నిర్వహించడం విద్యార్థులందు శాస్త్రీయ భావనలను కలిగించడం అభినందనీయమని భవిష్యత్తులో విద్యాశాఖ సహకారం ఉంటుందని తెలియ జేశారు. రాష్ట్ర యూత్ కన్వీనర్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతి సమస్యను శాస్త్రీయంగా ఆలోచించి పరిష్కారం కనుగొనా లని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్ మాట్లా డుతూ పాఠశాల కరికులంలో మూఢ నమ్మకా లను నిర్మూలించే విధంగా పాఠ్యాంశాలు పొందుపరచాలని తెలియజేశారు. జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కాజా హుస్సేన్ మాట్లాడుతూ ప్రశ్నించడం ద్వారా విజ్ఞానాన్ని సమపార్జించవచ్చని తెలియజేశారు. సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు రఘుబాబు సందేశం ఇచ్చారు. సమతా కన్వీనర్ రమాదేవి మాట్లాడుతూ బాలికలు అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని లైంగిక దాడులను వ్యతిరేకించాలని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక నాయకులు దేవమణి, శంకరయ్య రుద్రముని, ఆజాద్, వెంకటేష్, ఆర్యన్, సాయి అబ్దుల్లా, అల్తాఫ్ డాక్టర్ హనీఫ్ఫ పాల్గొన్నారు.

## వారంలో 3 రోజులు మాత్రమే.. ఉల్లి క్రయవిక్రయాలకు అనుమతి

### కర్నూల్ మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి

**విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ ..** వారంలో మూడు రోజులు మాత్రమే ఉల్లికి క్రయవిక్రయాల కు అనుమతిస్తున్నట్లు కర్నూల్ మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలు కార్యాలయంలో కడప ప్రాంతీయ మార్కెటింగ్ సంయుక్త సంచాలకులు సి. రామాంజనేయులు, కర్నూలు మార్కెట్ యార్డ్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మీ సమక్షములో కమీషన్ ఏజెంట్లు మరియు వ్యాపారస్థులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో సోమవారము, బుధవారము మరియు శనివారములు మాత్రమే ఉల్లిగడ్డల పంట ఉత్పత్తులను క్రయవిక్రయానికి అనుమతించబడునన్నారు. మంగళవారము, శు క్రవారం వారము మాత్రమే ఇతర పంట ఉత్పత్తులను క్రయవిక్రయానికి అనుమతించబడునని తెలిపారు. రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను రాత్రి 12.00 గంటల నుండి ఉదయం 8.00 గంటల వరకు మాత్రమే యార్డు లోపలికి క్రయవిక్రయానికి అనుమతించబడునని తెలిపారు.

## పేకాట స్థావరాలపై దాడులు

### 12 మంది పట్టివేత

**విశాలాంధ్ర–ఆలూరు :** ఆలూరు మండలంలో కమ్మరచేడు గ్రామంలో మంగలి నాగరాజు ఇంట్లో గ్రామానికి చెందిన కొందరు పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం రావడంతో. ఎస్ఐ వెంకట నరసింహులు, పోలీసు సిబ్బంది శనివారం అర్ధ రాత్రి దాడులు నిర్వహించారు. నాగరాజు, ప్రభాకర్ రెడ్డి పాటు మరో 10 మంది అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ 21,565 నగదును, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాంపు చేస్తామన్నారు..

## రోడ్డు గుంతలమయం ..

### - చెడిపోతున్న వాహనాలు

**విశాలాంధ్ర, హెూలగుంద :** హెూళగుంద నుండి డ ణపురం వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు అద్వాన్నంగా ఉండడంతో వాహనాల పరికరాలు ఊడిపోయి వాహనాలు రోడ్డు మధ్యలో ఆగిపోతున్నాయని వాహనాల యజమానులు ఆదివారం ఆరోపించారు. రోడ్డు వర్షానికి పూర్తిగా దెబ్బతినిందరి వాహనాల రాకపోకలకు చాలా కష్టంగా మారిందని వాపోయారు. వాహనాల పరికరాలు ఊడిపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనాలయజ మానులు తెలిపారు. రోజు రోడ్డుపై ప్రయాణించి అనారోగ్యానికి గురవుతున్నామని గుంతల్లో వాహనాలు ఎగిరి ఎగిరి ఒళ్లంతా నొప్పిగా ఉంటుందని ప్రజలు వా పోయారు రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగితంగా అడ్డంగా పెరిగాయని వీటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు రోడ్డు చేయాలంటూ విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు జిల్లాఉన్నతాధికారులు చర్యలు తీసుకుని కొత్త రోడ్డు వెయ్యాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 28, అక్టోబరు 2024



## ప్రజలను ఆకట్టుకుంటున్న హిల్ కటింగ్ అందాలు

**విశాలాంధ్ర, హెరాళగుంద:** హెరాళగుంద పక్కనే ప్రవహించే తుంగభద్ర ఎల్ఎల్సి దిగువకాలువ నీటిని సరఫరా చేయడానికి అప్పటి అధికారులు, కార్మికులు ఎంతో శ్రమపడి కొండను తవ్వి కాలువ నీటిని సరఫరా చేశారు. హెొన్నూరు కొట్టాల వద్ద ఉన్న హిల్ కటింగ్ పనులు చేసేటప్పుడు ఎందరో కార్మికులు మృతి చెందారు. కొందరు కార్మికులు అంగ్లవికులై న సంఘటనలు కూడా జరిగాయి. ఎంతో శ్రమపడి యంత్రాలు లేకుండా వడ్రంగి పనులతో హిల్ కటింగ్ పనులు జరిగాయి. హిల్ కటింగ్ చేసిన రాళ్లు, రప్ప, ఇతర సామాగ్రిని కార్మికులు గంపలో వేసుకుని కొండపైకి తీసుకువచ్చి రాశి కుప్పలుగా పోశారు. పచ్చని చెట్లు, పక్షుల కిలరవాలు, నెమళ్ళ కీచులాట, నృత్యాలు, కోతుల సరదా కుప్పి గంతులు ప్రజలకు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26న విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు వచ్చి హి ల్ కటింగ్ చూసి ఎంతో ఆనందిస్తున్నారు. నేటికీ హిల్ కటింగ్ అందాలు ప్రజలకు ఎంతో ఆకర్షిస్తున్నాయి అలాగే కాలువ పక్కన కొబ్బరి చెట్లు, తాటి చెట్లు, వరి మడులు పచ్చగా కళకళలాడడం పట్ల కోనసీమగా తలపిస్తుంది. హిల్ కటింగ్ అందాలను చూసి యువకులు మైమరిచిపోతున్నారు హిల్ కటింగ్ వద్ద ఫోటోలకు యువకులు ఫోజులిచ్చి రియల్ చేస్తున్నారు. కొన్ని చిన్న చిన్న ఆశ చిత్రాలను హిల్ కటింగ్ వద్ద చిత్రీకరించారు. ఎల్ ఎల్ సి దిగువ కాలనీరు పాముల ప్రవహించడమే కాక నీటి సవ్వడి దృశ్యాలుఎంతో ఆనందంగా, ఆహ్లాదకరంగా, కనిపిస్తున్నాయి. కాలువ నీటిలో చేపలు ఎగురు తున్న దృశ్యాలు రోజు కనిపిస్తున్నా యి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని హిల్ కటింగ్ ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి అని ప్రజలు డిమాండ్ చేశారు. హిల్ కటింగ్ సొరంగ మార్గం ప్రజలకు ఎంతో ఆకట్టుకుంటుంది ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు రోజు రాకపోకలు చేసే ప్రజలు హిల్ కటింగ్ ప్రకృతి రమణీయతను చూసి ఆనందిస్తున్నారు పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తే ,యువకులకు ఉపాధి దొరకడమే కాక అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తుందని ప్రజలు పేర్కొన్నారు

## కులగణతోనే సామాజిక న్యాయం

**విశాలాంధ్ర – వెలుగోడు:** ఆర్థిక సమానత్వం, సామాజిక సమానత్వం ఇంకా అభివృద్ధి చెందనందు వల్ల కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు జరిగితేనే అభివృద్ధి చెందగలరని వక్తలు పేర్కొన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం కులగణనతోనే సామాజిక న్యాయం అనే అంశంపై పలు సంఘాల నాయకులు, మేధావులతో చర్చావేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘురాముడు యాదవ్, లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానుయేల్, లాయర్ రవి, ఉపాధ్యాయ సంఘం తాలూకా నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ కులగణన ను తప్పకుండా ప్రభుత్వాలు చేపట్టాలని, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు సెక్టార్లలో కూడా రిజర్వేషన్లను పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వము రిజర్వేషన్లు అమలు చేస్తున్న విధానముతోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. అన్ని వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, మిగిలిన ఓపెన్ కేటగిరి లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, చట్టసభల్లో రిజర్వేషన్ ఎందుకు చేయరని వారు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజనులకు తీరని అన్యాయము జరుగుతుందని అన్నారు. కుల గణనను పంచాయతీ ఎన్నికలలోగా పూర్తిచేసి, దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వము రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు. కుల వివక్షత వల్లనే రిజర్వేషన్లు పుట్టుక వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఖలీల్, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకుడు సుంకన్న, క్రీడా సమితి మహిళా సంఘం నాయకురాలు జోష్న, బృందావనం స్కూలు కరస్పాండెంట్ ఫయాజ్, ఆవాజ్ కమిటీ నాయకుడు రఫీ, జన సేన నాయకుడు షాలు, నాగేశ్వరరావు యాదవ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చర్చా వేదికలో మాట్లాడుతున్న పలు సంఘాల నాయకులు

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘన సన్మానం..

**విశాలాంధ్ర ఆస్పరి :** ఆస్పరి అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సీఐ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న, పోలీసులు రామస్వామి, నరసింహులు, రమేష్‌లు బదిలీ అయ్యారు. ఈ సందర్భం గా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కేడీసీసీ మాజీ డైరెక్టర్, మేజర్ పంచాయితీ సర్పంచ్ రాధమ్మ భర్త మూలింటి రాఘవేంద్ర, తంగరడోన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, రిటైర్డ్ విఆర్ఓ సీతారామరెడ్డి, సీనియర్ పాత్రికేయులు వెంకన్న, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగన్న, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, సిఐటియు నాయ కులు రామాంజనేయులు, మధు రెడ్డి, దస్తగిరి లు పాల్గొని మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న పోలీస్ సిబ్బంది విధినిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ ఆస్పరి మండల ప్రజల ఆదరాభిమానాలు పొందారని, అలాగే ప్రజలతో స్నేహపూర్వ కంగా ఉంటూ మండలంలో క్రైమ్ రేట్ తగ్గించడా నికి చాలా కృషిచేశారన్నారు. ఇలాంటి పోలీస్‌లు మళ్ళీ మా మండలానికి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామాంజ నేయులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం

**విశాలాంధ్ర–ఆలూరు :** భారీగా కర్ణాటక అక్రమ మద్యం రవాణాపై జిల్లా పోలీసులు గట్టి నిఘా ఉంచారు జిల్లా అధికారులు ఆదేశాలు మేరుకు అలూరు మండలంలో కురుకుంద గ్రామ చివరలో ఉదయము 8.50 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు బొలెరో వాహనంలో కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తుండగా వారి పట్టుకొని వారి నుండి 34 బాక్సులు, బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. హెాలగుంద మండలానికి చెందిన వ్యక్తులు ఇద్దరు ముల్ల తాఫిప్, ముత్తప్ప, ఆదోని మండలానికి చెందిన వ్యక్తి రాఘవేంద్ర, పట్టుబడిన అక్రమ మద్యం విలువ 1,30,000. బొలెరో వాహనం రెండు లక్షలు విలువ ఉంటుందని. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సీఐ కృష్ణ, ఎస్సై మారుతి ప్రసాద్ చెప్పారు, జిల్లాలో ఎక్కడైనా వేరే రాష్ట్రాల నుండి అక్రమ మద్యం సరపర చేస్తే అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఫోర్సుమెంట్ పోలీసులు గిరిబాబు, శంకర్ నాయక్, పరీక్షిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదడు నుండి ముక్కుకు ఏర్పడిన రంధ్రాన్ని కుట్లు, కోతలు లేకుండా ఆపరేషన్

**– మధుమణి నర్సింగ్ హెూం అధినేత డాక్టర్ మధసూదన్ రావ్**

**విశాలాంధ్ర–నంద్యాల :** మెదుడు నుండి ముక్కుకు ఏర్పడిన రంధ్రాన్ని కుట్లు, కోతలు లేకుండా పూడ్చివేసిన అరుదైన ఆపరేషన్ నిర్వహించినట్లు మధుమని నర్సింగ్ హెూం అధినేత డాక్టర్ మధసూదన్ రావ్ తెలిపారు. స్థానిక మధుమని నర్సింగ్ హెూం నందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన 32 సంవత్సరాల లక్ష్మీదేవి ఎడమవైపు నుంచి ముక్కు ద్వారా ధారగా నీళ్లు కారుతూ ఉండగా, కడపలో చూపించిన డాక్టర్లు చేసిన ఎంఆర్ఐ, సిటీ స్కాన్ ద్వారా మెదడుకి ముక్కుకు మధ్యలో ఉన్న ఎముకకు రంధ్రం ఏర్పడి దాని ద్వారా నీరు ముక్కు ద్వారా బయటికి వస్తూ ఉందని నిర్ధారణయిందని, ఈ పరిస్థితిని సిఎస్ఎఫ్ రైనోరియ అంటారని, దీనికోసం పేషంటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వెళ్లి చేయించుకోవాల్సి ఉంటుందని, ఇక్కడ చేసే దానికి వసతులు ఉండవని చెప్పారు. వారికి తెలిసిన మెడికల్ రిప్రజెంటేటివ్ ద్వారా మధుమణి నర్సింగ్ హెూమ్ లో ఈ ఆపరేషన్లు చేయగలిగిన అధునాతన పరికరాలు ఉన్నాయని తెలుసుకుని అక్టోబర్ 23వ తేదీ విజయవంతంగా ఆపరేషన్ ని డాక్టర్ చిత్తలూరు మణిదీప్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ ఆపరేషన్ కు సీనియర్ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, అసిస్టెంట్ ఇఎన్టి వైద్యులు డాక్టర్ రోహిత్ మత్తుమందు డాక్టర్ మాధవి ఇవ్వగా ఆపరేషన్ 6 పొరల పద్ధతిలో ఆ రంధ్రాన్ని పూడ్చి వేయడం జరిగిందని, ఇందులో అత్యాధునికమైన లేజర్లు, కోబ్లేటర్లు, డిబ్రిడర్లు, ఎండోస్కోప్స్ పరికరాలు ఉపయోగించి ఈ మెదుడుకు ముక్కుకు మధ్యలో ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చి వేయడం జరిగిందన్నారు. నగరాలకు దీటుగా నంద్యాలలో ఈఎన్టి రంగంలో కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల ఆపరేషన్లను ప్రజలకు తక్కువ ఖర్చుతో చేస్తున్న రెఫెరల్ ఆసుపత్రి మధుమణి నర్సింగ్ హెూమ్ అని, 35 సంవత్సరాలుగా నంద్యాల చుట్టుపక్కన ప్రాంతాలకు ఇఎన్ టి వైద్య సేవలందిస్తోందన్నారు.

## వివాహ వేడుకలో బుడ్డా శైలజమ్మ

**విశాలాంధ్ర, ఆత్మకూరు టౌన్:** పట్టణంలో జరిగిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు మోమిన్ హుసేన్ సాబ్ అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షులు ఎస్ఎస్ హిదాయత్ కుమార్తె నిఖా వేడుకకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి బుడ్డా శైలజమ్మ హాజరై వధువరులను ఆశీర్వాదించారు. వీరి వెంట టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**విశాలాంధ్ర – నంద్యాల :** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ నిర్వహించిన 49వ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంత పేదల కోసమే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నంద్యాల శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్, విద్యా సంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అన్నారు. ఆదివారం సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత మెగావైద్య శిభిరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించారు. చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన 49వ ఉచిత వైద్య శిబిరంలో విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ శిబిరంలో 1400 మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి నెలా చివరి ఆదివారం పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. గురురాజా స్కూల్ డైరెక్టర్ షావల్ రెడ్డి మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ పేరున మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 49వ వైద్య శిబిరాన్ని మంగంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఖరీదైన మందులను అందజేస్తున్నామని తెలిపారు. డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి తన సొంతం ఊరికి మేలు చేయాలన్న లక్ష్యంతో నంద్యాలలో స్థిరపడినా ఈ గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలోని ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి, ముక్కు గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ శబరి..

**విశాలాంధ్ర – నంద్యాల :** పట్టణంలో ఎంపీ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో రైతులు తమ పొలాలకు ఆయకట్టు రోడ్డు వేయించాలని, రైతునగరం, నూనెపల్లె, కానాల గ్రామాల రైతులు నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు 167 %ఖ% జాతీయ రహదారి మంజూరులో గత వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు వారి రియల్ ఎస్టేట్ భూముల వ్యాపారం వృద్ధి కోసం రైతుల పొలాల్లోకి జాతీయ రహదారి మళ్లించి అన్యాయం చేశారని, న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరడంతో మీ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ బైరెడ్డి శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డును నమ్ముకొని సుమారు 27 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, ట్రాఫిక్‌కు అంతరాయం అంటూ చిరు అంగల్లు తొలగించారని ఎంపీ శబరికి బాధితులు మొరపెట్టుకోవడంతో జిల్లా ఎస్ పికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి భాధితులకు న్యాయం చేయాలని ఎంపీ శబరి కోరగా సోమవారం న్యాయం జరిగేలా చస్తానని ఎస్పి హామీ ఇచ్చారు. పలు ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు కూడా వారి సమస్యలు వినతి పత్రాల రూపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి విన్నవించారు. అలాగే పాణ్యం, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, సిరివెళ్ల, గోస్పాడు మండలాల ప్రజలు తమ సమస్యలు వినతి పత్రాల ద్వారా ఎంపీ శబరికి విన్నవించగా పరిష్కారం కోసం పనిచేస్తానని ఎంపీభరోసా ఇచ్చారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన డీఈఓ

**విశాలాంధ్ర–నంద్యాల :** జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ రెడ్డి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఎంపీ శబరి, డీఈఓ జనార్ధన్ రెడ్డిలు నంద్యాల జిల్లా విద్యాభివృద్ధిపై కొద్దిసేపు సమాలోచన చేసి జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా చేద్దామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారి డిమాండ్లను వినతి రూపంలో ఎంపీ శబరికి అందించారు.

## బిజీ హళ్లి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**విశాలాంధ్ర, హెరాళగుంద:** మండలంలోని చిన్నహ్యాట పంచాయితీకి మజర గ్రామమైన బొమ్మగుండాలహల్లి నుండి ఆదోని అడ్డరస్తా వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ డిఎస్ హేసానుల్ల, సీనియర్ టిడిపి నాయకుడు డిఎస్ భాష ప్రారంభించారు. సర్పంచ్ డి.ఎస్ హేసానుల్ల మాట్లాడుతూ భారీ వర్షానికి రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంప చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగినందున ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారని రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే చాలా కష్టంగా ఉండేదని రోడ్డు మధ్యలో భారీగా గుంతలు ఏర్పడి ఎద్దుల బండ్లు, ఇతర వాహనాలు రాకపోకలు చేయడానికి ప్రజలు ఎంతో సాహసం చేసి ప్రయాణించారని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మతు చేశామనికంప చెట్లను తొలగించి రోడ్డును జెసిబి యంత్రం ద్వారా రోడ్డును చెదనుచేసి ఎర్ర మట్టిని వేశామని దీనివల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ సహకారంతో గ్రామాభి వృద్ధి చేపడుతున్నామని అన్నారు మూడు గ్రామాలకు సిసి రోడ్డు నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు రోడ్డు మరమ్మతు చేయడం వల్ల ఎంతో బాగు అయిందని చిన్న హ్యాట, పెద్ద హేటలలో కూడా గ్రామాభివృద్ధి చేపడతామని అన్నారు.

## బావి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి

**విశాలాంధ్ర, హెరాళగుంద:** హెరాళగుంద ఎంపీడీవో, హౌసింగ్, వెలుగు, ఉపాధి హామీ పథకం కార్యాలయం మధ్యలో ఉన్న పురాతన బావి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ప్రజలు ఆదివారం డిమాండ్ చేశారు. బావి ప్రక్కనే కాలనీ ఉన్నదని ఎంతో ప్రసిద్ధి చెందిన బావిని చూడడానికి ఎందరో వస్తుంటున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన బావి నేటికీ చెక్కు చెదరకుండా ఉన్నదని బావినీటిని తోడి వేసి పూడికను ఎత్తివేయాలని కోరారు. బావి చుట్టూ చెత్తాచెదారం పెరిగిందని కొందరు కట్టెలను చేర్చడం వల్ల విషపురుగులకు ఆవాసంగా మారిందని ప్రజలు ఆరోపించారు. బావి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని బావి నీటిని వాడుకులోకి తీసుకురావాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని బావి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, లేకపోతే ప్రమాదకరంగా మారుతుందని ప్రజలు ఆందోళన చెందారు బావి గోడలకు విష పురుగులు చేరకుండా మరమ్మతు చేయాలని కోరారు

## నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములకు రైల్వే శాఖ శుభవార్త

**– నంద్యాల మీదుగా శబరిమలకు 4 ప్రత్యేక రైళ్ళు**

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**విశాలాంధ్ర–నంద్యాల :** నంద్యాల జిల్లా అయ్యప్ప దీక్ష స్వాములకు కేంద్ర రైల్వేశాఖ శుభవార్త చెప్పినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఆదివారం నంద్యాలలో ఎంపీ శబరి మాట్లా డుతూ కేరళ రాష్ట్రం శబరిమల పుణ్యక్షేత్రంకునంద్యాల ప్రాంతం నుంచి వెళ్లే వేలాది మంది అయ్యప్ప దీక్ష స్వామి భక్తుల సౌకర్యార్థం నంద్యాల మీదుగా 4 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను తాను కోరగా ఆయన అంగీకరించినట్లు ఎంపీ శబరి తెలిపారు. శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శనం, ఇరుముడులు సమర్పించేందుకు వెళ్లే నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రైల్వేశాఖ మంత్రిని తాను కోరగా 4 ప్రత్యేక రైళ్ళు నంద్యాల మీదుగా శబరిమలకు నడుపనున్నారని, ఈ స్పెషల్ రైళ్ళు నవంబర్ మొదటివారం నుంచి నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పూజలు

**విశాలాంధ్ర–పాణ్యం:** ప్రముఖ శైవ క్షేత్రం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిదేవ స్థానంలో నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి బి.రాధాదేవి ఆదివారం పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రామకృష్ణ వేద పండితులు సురేష్‌శర్మ, కృష్ణయ్య, ఆలయ సిబ్బంది స్వాగతం పలికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు అర్చనలు విశేష పూజలు నిర్వ హించారు. శేష వస్త్ర ములు, పూలమాలతో సత్కరించారు.

## చురుగ్గా సాగుతున్న హెచ్ కొట్టాల రోడ్డు పనులు

**విశాలాంధ్ర, హెరాళగుంద:** హెరాళగుంద నుండి హెరాన్నూరు కొట్టాల, తెక్కలకోట రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 70 లక్షల రూపాయలు ఉపాధి నిధులు మంజూరు కావడంతో కొత్త రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు భారీ హిటాచి యంత్రాల ద్వారా రోడ్డు పనులు జరుగుతున్నాయి. గత వారం కొత్తరోడ్డు నిర్మాణం కోసం ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బివీరభద్ర గౌడ, సీనియర్ టిడిపి నాయకులు మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మిక్కిలి నేని రమేష్, ఎం శ్రీనివాసరావు, కిరణ్, వేణు, రాఘవ కృష్ణులు భూమి పూజ చేశారు. భూమి చేసిన వెంటనే రోడ్డు పనులు మొదలు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు వచ్చినప్పటికీ రోడ్డు మరమ్మతుకు నోచుకోలేదని మట్టి రోడ్డు, గ తుకు రోడ్డు లోనే తిరిగామని కొత్త రోడ్డు వేయడం పట్ల రాకపోకలుఎంతో అనుకూలమవుతుంద ని ప్రజలు అన్నారు. రోడ్డు మరమ్మతు చేస్తే సిరుగుప్ప, సింధనూరు, రాయచూరు తదితర ప్రాంతాలకు ప్రయాణించడానికి ఎంతో సులభం అవుతుందని అలాగే పండించిన వ్యవసాయ పంటలను వాహనాల ద్వారా తరలించాలన్న ఇబ్బంది లేకుండా పోయిందని ప్రజలు పేర్కొన్నారు. రోడ్డుకోసం ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూసి నిరాశ చెందామని అయితే కొత్త రోడ్డు నిర్మాణం పనులు జరగడంతో విద్య, వైద్య ఇతర వ్యక్తిగత పనుల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లడానికి ఎంతో సులభమైందని రోడ్డు లేక ఎన్నో అవస్థలు పడ్డామని అలాగే అభివృద్ధికి నోచుకోలేకపోయామని గ్రామ ప్రజలు వాపోయారు. కొత్త రోడ్డు నిర్మాణం పట్ల అందరికీ ఎంతో అనుకూలమైందని రోడ్డును ఎంతో బాధ్యతతో ప్రజలు కాపాడుకుంటే అంత భవిష్యత్తు ఉంటుందని సీనియర్ టిడిపి నాయకుడు వెంకట శివప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు రోడ్డు మరమ్మతుకు కృషిచేసిన ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి టిడిపి ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బి.వీరభద్ర గౌడకు, జిల్లా కలెక్టర్కు, అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోండి

**విశాలాంధ్ర, హెరాళగుంద: :** హెరాళగుంద మండలంలో ఆదివారం ఆలూరు తెదేపా ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హెరాళగుంద టీడీపీ నాయకులు... మురళి, కాడప్ప, ద్వారకనాథ్, యారిస్వామి సిబియన్ ఆర్మీ ముల్లా మోయిన్, దిడ్డి వెంకటేష్, పంపాపతి, దుర్గయ్యలు ప్రారంభించి వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. టిడిపి సభ్యత్వం పొందేవారు ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో పాటు రూ.100లు చెల్లించి సభ్యత్వం పొందాలని అలాగే ముందుగా సభ్యత్వం పొందిన వారు రెన్యువల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ సభ్యత్వం పొందడం వల్ల కార్యకర్తలకు, నాయకులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, బీమా సదుపాయం కూడా ఉందని అన్నారు.